



# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 28-09-2025 పేజీలు : 8


# స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు



వరంగల్, సెప్టెంబర్ 27 :

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వుషన్లు ఖరారయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం జీవో 9 జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు, 2024 కులగణన సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా బీసీల జనా భా వివరాలను ఐదు రోజుల క్రితమే కలెక్టర్లకు అందిం చింది. ఈనెల 24వ తేదీ నాటికి సర్పంచులు, ఎంపీ టీసీలు, వార్డు స్థానాలు ఎంపీపీలు, జడ్పీటీసీల రిజర్వే షన్లను రొటేషన్ ప్రకారం ఖరారు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించాల్సి ఉండడంతో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైన తర్వాత శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో మహిళా స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేశారు.




## అంగన్వాడీ ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- విడతలవారీగా సంక్షేమ ఫలాల అందజేత
- బతుకమ్మ అంటేనే మహిళల పండుగ
- వడ్డీలేని రుణాలతో  మహిళలు ఆర్థిక అభివృద్ధి
- పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క


6 లో..


## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ






7

## ఆంజనేయ స్వామి దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలి

టేకుమట్ల సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మండల ప్రజలు అందరూ పాడిపంటలతో పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని టేకుమట్ల మండలంలో బండపల్లి గ్రామం లోని ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ పెండ్యాల సమ్మిరెడ్డి, మండల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి కోరుకున్నారు.చంద్రగ్రహణం తర్వాత లోక కళ్యాణార్థం మండల,బండపల్లె ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో ఉండాలని స్వామివారికిఅభిషేకము,చందనము వేసి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు.వారి వెంట ఆరే దేవేందర్,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున ఘనంగాబతుకమ్మవేడుకల నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకలకు కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ శాఖ ,హెల్త్ డిపార్ట్మెంట్, సంక్షేమ శాఖ, మెప్మా, ఆరోగ్య శాఖ ఉద్యానవన శాఖ మరియు ఇతర శాఖల ఉద్యోగినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలుపేర్చికలెక్టర్ కార్యాలయంప్రాంగణానికి తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ, ఉద్యోగులందరికీ ముందస్తుగా సద్దుల బతుకమ్మ ,దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆడబిడ్డలందరూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని తెలిపారు. అనంతరం టిఎన్జీవో ఆధ్వర్యంలో బతుకమ్మలు తయారుచేసిన వివిధ శాఖల ఉద్యోగినులను మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షులు మరియు వారి సంఘం సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## శ్రీ సంఘమేశ్వర దేవాలయంలో నేటి నుండి విజయదశమి వరకు త్యముహావనములు


**-ఆలయ అర్చకులు అప్పే నాగార్జున శర్మ**

**సంగెం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సంఘమేశ్వర దేవాలయంలో లోకకళ్యాణం కోసం దేవీ నవరాత్రులలో భాగంగా నేటి నుండి విజయదశమి రోజు వరకు నిత్యము హావనములు జరుపుతున్నట్టు ఆలయ అర్చకులు అప్పే నాగార్జున తెలిపారు.నేడు మొదటిగా గణపతి,నవగ్రహ సహిత చండి హావనముతో ప్రారంభమై ఒక్కొక్క రోజు ఒక్కో హెూమము రుద్ర హావనము శ్రీసుక్త,మూలమంత్ర హావనములు సంతానం,వ్యాపారం,ఆయురారోగ్యాలతో ఉండటం కోసం లక్ష్మీనారాయణ హెూమం,ఆయుష్య హావనము జరుపబడుతున్నవని,ఆలయ అర్చకులు అప్పే నాగార్జున శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు అప్పే గోపికృష్ణ శర్మ,సాయి చందు,సూర్య వరుణ్ భక్తులు పాల్గొన్నారు.



## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న టి.ఆర్.పి.నాయకులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 27:**
శనివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లాలో నూతన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం జరిగింది .ఈ కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్, కో కన్వీనర్లు అడ్డగట్ల శ్రీధర్ గూట్ల తిరుపతి ఇప్పకాయల నరసయ్య సీనియర్ జర్నలిస్ట్ మెండు రవీందర్ అంకం నరసయ్య పద్మశాలి కుల బాంధవులు వావిలాల రమేష్ భాగవతం బిక్షపతి, గోనె భాస్కర్ కుసుమ కృష్ణమోహన్ కుసుమ సుధాకర్ కొలిపాక ప్రసాద్ బొద్దుల శంకర్ షేర్ కుమార్ పేరాల వెంకటేశం వంగ కుమారస్వామి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్ల నాయకులు, రవి సామల చంద్రశేఖర్ నేత పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఅనంతరం రవి పటేల్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో 1969 లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలోది తెలంగాణ సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి ఎన్నో పోరాటాలకు శ్రీకారం చుట్టడం జరిగింది ఇటీవల కాలంలో తన సొంత గృహాన్ని ఒక పార్టీ ఆఫీసుకు దానం చేసిన ఒక మహా నేత తెలంగాణ జాతిపిత తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షాన కొండా



లక్ష్మణ్ బాపూజీకి వేష అత్యుత్తమ పురస్కారమైన భారత రత్న ఇవ్వాలని రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది చిత్తశుద్ధితో మన అసెంబ్లీలో కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని బిల్ చేసి పార్లమెంటుకు పంపించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన డిమాండ్ చేశారు ఇలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని రవి పటేల్ పిలుపునివ్వడం జరిగింది.

## జెడ్పిటీసీలు లంబాడి అరే ఎరుకల బాషాల పరంగా ఏకగ్రీవం

**సంగెం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ శాసనసభలో బాషాలు లంబాడి ఎరుకల అరే భాషలను తీర్మానం చేసి ఆమోదించిందని,ఈ భాషలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలోని తెలంగాణ శాసనసభ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించడం అయినదని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జెడ్పిటీసీ



రిజర్వేషన్ల ప్రకారంగా నర్సంపేట ఎస్టీ,ఖానాపూర్ ఎస్టీ,సంగెం రాయపర్తి నెక్కొండ బిసి మహిళ అరే బాషా ప్రకారం,చెన్నరావుపేట లంబాడి బాష ప్రకారంగా,పర్వతగిరి ఎరుకల బాషా పరంగా నాయక్ పార్టీ రిజర్వుడు విరందరికి నాయక్ పార్టీ బాషాలా పరంగా ఎల్లప్పుడు అండగా ఉంటుందని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దరవత్ సాంబనాయక్ తెలిపారు.

## ఘనంగా సంగెం మండలంలో "కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి" వేడుకలు

**-బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళీర్పించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి**



**సంగెం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి):**
స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని,తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ..ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని వాంకిడి అనే కు గ్రామంలో ఒక నిరుపేద చేనేత కుటుంబంలో 1915 సెప్టెంబర్ 27న బాపూజీ జన్మించారని తెలిపారు.భూమి కోసం భుక్తి కోసం నిజాం సంస్థానంలో సుదీర్ఘకాలం కొనసాగిన సగ్రామంలో జనానికి అండగా నిలిచారని తెలిపారు.బాపూజీ చదువుతున్నప్పుడే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ లో చేరి పౌర హక్కుల ఉద్యమం వందేమాతర ఉద్యమం ఆంధ్ర మహాసభల్లో క్రియాశీలక పాత్ర పోషించి పలువురు జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య,మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య,గుండేటి బాబు,ఆగపాటి రాజు,మునుకుంట్ల మోహన్,పులి సాంబయ్య,గవిచర్ల అధ్యక్షులు అనుమాండ్ల రమేష్,కొంతం వేణు,నార్లవాయి పద్మశాలి సంఘం అధ్యక్షులు బూర ప్రకాష్,కుంటపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిందం వీరస్వామి,ఆశాలపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు కో%శీ%తం దశరథం,ఉపాధ్యక్షులు ఇప్పకాయల రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి ఇప్పకాయలమనోహర్,కమిటీ సభ్యులు బిట్ల రామకృష్ణ'కందకట్ల వెంకటేశ్వర్లు,కందకట్ల సంపత్,ఇప్పకాయల విజయ్,ప్రకాష్అవధూత వెంకటేశ్వర్లు,పేరాల లక్ష్మీ నరసయ్య,బిట్ల లక్ష్మణ్,బిట్ల శ్రీను,బిట్ల వేణు,నల్ల రాజు,పులిపాటి లింగమూర్తి,మధు,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట మండల జేఏసీ లంబాడి జాక్ కన్వీనర్ గా బోడ మురళి నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

### -ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్ ఎన్నికయ్యారు

**చెన్నారావు పేట సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట జేఏసీ లంబాడి మండల కమిటీని శనివారం రోజున సలహా దారులు బానోతు పత్తి నాయక్ ,బోడ బద్ధ నాయక్ .బోడ సొమ్ము నాయక్ .బానోతు గణేష్ నాయక్,బానోతు లాల్ సింగ్ నాయక్,భూక్య రవీందర్ నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈఎన్నికల్లో భాగంగా లంబాడి జేఏసీ మండల జాక్ కన్వీనర్ గా బోడ మురళి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి మూడు రమేష్ ను ఎన్నుకున్నారు.

ఈసందర్భంగా బోడమురళినాయక్ మాట్లాడుతూనాపై నమ్మకంతో నాకు ఈపదవిని అప్పజెప్పినందుకు కమిటీ పెద్దలకి సభ్యులకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు. లంబాడి జాతి ఆత్మగౌరవాణి దెబ్బతినేలా లంబాడీలు అంటే తక్కువ చూపు ఎవరైనా చూస్తే వారిపై లంబాడి జాతి అంతా ఏకమై.. లంబాడి ఆత్మగౌరవ పోరాటాలు మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈమధ్య జాతిని తక్కువ చేస్తూ చిన్న చూపు చూస్తూ సోయం బాబురావు,తెల్లం వెంకటరావు లంబాడీలు బంజారాలు ఎస్టీలు కారు వీరిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేశారు. వారికి నేను చెప్పేది ఒకటే అయ్యా మేము ఇప్పుడు కొత్తగా ఎస్టీ జాబితాలో లేము అంబేద్కర్ రాజ్యాంగ బద్ధంగానే లంబాడి బిడ్డలు ఎస్టీ జాబితాని ఏనాటి నుండో కలిగి ఉన్నామని మీకు తెలియకపోతే తెలుసుకొని నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడడం నేర్చుకోండి అంటూ హెచ్చరించారు.జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతినేలా చేస్తే ఊరుకోము అన్నారు. వారు మా జాతికి క్షమాపణ చెప్పి తీరాల్సిందే లేదంటే గిరిజన బిడ్డల తిరుగుబాటు పోరాటాలను చూస్తారు ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో గుగులోతు రాజేందర్ నాయక్,దారావత్ రమేష్ నాయక్,గుగులోతు రమేష్ నాయక్, గుగులోతు విజేందర్ నాయక్,దారావత్ రఘు నాయక్,గుగులోతు కిరణ్ నాయక్,దారావత్ సుభాష్ నాయక్, భూక్యా రాజు నాయక్,గుగులోతు శేఖర్ నాయక్, మూడు లక్ష్మణ్ నాయక్, దారంసత్ వెంకన్న నాయక్, నరేష్ నాయక్, గుగులోతు రాజు నాయక్,మూడు భీకు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్పా ఆధ్వర్యంలో ఈరోజు శివనగర్ లోని భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా 23వ డివిజన్ కార్పొరేటర్ ఆడెపు స్వప్న పాల్గొన్నారు .అనంతరం ఎంతో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు జ్ఞాపకతో జిల్లా మహిళా మోర్చా ని అభినందించిన బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ. ఈ వేడుకల్లో వరంగల్ జిల్లా మహిళా మోర్చా ప్రతినిధులు మార్త ఉషారాణి, బండి సుజాత, టేకుమట్ల రేణుక, బైరి రాధిక, రాజేశ్వరి, కుసుమ. శైలజ, ఐతమ్ స్వరూప , నిహారిక, స్రవంతి, సుమతి సాగరిక, ఉమా, లత, తదితరులు ఎంతో ఉత్సాహంగా స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను శివనగర్ మండల




అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, బిజెపి జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, మహిళమోర్చా ప్రభారీ రత్నం సతీష్ సా, జిల్లా కోశాధికారి కుచన క్రాంతి కుమార్, రమేష్ పర్యవేక్షించడం జరిగింది.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది దసరా ఘనంగా నిర్వహించాలి

### – జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్



**లింగాల గణపురం, సెప్టెంబర్, 27 (ప్రజాజ్యోతి):-** మండల కేంద్రంలోని కురుమ భవన్లో నిర్వహించడం జరిగింది దుర్గామాత పటానికి పూలమాలవేసి ఆయుధ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ దొంతుల శేఖర్ పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా సంఘము పనిచేస్తుంది శారీరకంగా మానసికంగా దృఢత్వం .జాతీయ భావము .సమర్పణ భావము. దేశభక్తి గల వ్యక్తులను నిర్మాణం చేయడం సంఘ శాఖల ద్వారా100 సంవత్సరాలుగా చేస్తుంది. వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన ద్వారా బానిస భావజాలంతో మన యొక్క అస్తిత్వమే మర్చిపోయిన సమాజాన్ని. హిందువునని చెప్పుకోవడానికే అవమానకరంగా భావించే స్థితి నుండి నేడు నేను హిందువును అని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం సంఘం నిరంతరం పనిచేయడం వలన జరిగింది.మన అస్తిత్వాన్ని మన యొక్క పరంపరను తెలియజేస్తూ బలమైన సమాజంగా తయారు చేస్తూ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకువెళ్లడానికి సంఘం నిరంతరం పనిచేస్తుంది దీనికోసం ఎంతోమంది వారి జీవితాన్ని త్యాగం చేశారు. సంఘ శాఖలో నిర్మాణమైన అనేకమంది స్వయం సేవకులు. సేవారంగంలో, విద్యారంగంలో, కార్మిక కర్షక రంగాలలో దేశ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. సంఘ వంద సంవత్సరాల సందర్భంగా పంచ పరివర్తన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రజల్లో చైతన్యం తేవాలని. ప్రకృతితో మమేకమై జీవించి పర్యావరణాన్ని రక్షించాలి అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గుగ్గిళ్ళ మహేష్. చంద్రశేఖర్ జి. ఎర్ర గోకుల మధు చౌదరపల్లి సతీష్ దూసర విజయ్ కుమార్ ఏదునూరి నాగరాజు జుట్టు యాకయ్య వడగ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాయితీ నిస్వార్ధతకు ప్రతీక.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 27:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి నిజాయితీ, నిస్వార్ధతకు ప్రతీక అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1952లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికై ఐదు సార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన బాపూజి తెలంగాణ కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడని అన్నారు. 1969లో మంత్రి పదవిని వదిలి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు.బాపూజి ఆశయాలు, సిద్ధాంతాలను అందరూ అనుసరించాలని సూచించారు. మహనీయుని సేవలు నేటి యువతకు తెలియాలనే సంకల్పంతో అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాపూజిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకులుగా నిలవాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో బాపూజి పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుని ఆశయాలు తరతరాలకు స్పూర్తినిస్తాయని అన్నారు.అంతకు ముందు మంజూరు నగర్లో స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘనంగా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా జరిగిన బతుకమ్మ సంబరాలు

### అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ పండుగ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బందితో కలిసి ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. అదనపు పీడీ లు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి,మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

# ఏజెంట్ల సమస్యల సాధనకు లియాఫీ 1964 కృషి

**- లియాఫీ1964 వరంగల్ డివిజన్ అధ్యకుడు పులి సుధాకర్ గౌడ్**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల సాధనకు లియాఫీ 1964 యూనియన్ నిత్యం కృషి చేస్తుందని యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు పులి సుధాకర్ అన్నారు. శనివారం నగరంలోని ములుగు రోడ్డులో గల ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచ్ కార్యాలయంలో యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. బ్రాంచి ఇంచార్జి అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి అధ్యక్షతన, మాజీ అధ్యక్షులు పూర్వపు అధ్యక్షుడు పబ్బా రాజా శ్రీనివాసరావు సారధ్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ గౌడ్ హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా డివిజన్ నాయకులు ప్రభాకర్ రావు, దూలం తిరుపతి, గుండు సదానందం, ఏ వెంకట నారాయణ, జీ శ్రీనివాసచారి, వి తిరుపతి, బెల్లంకొండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పులి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్రాంచి, డివిజన్, జోనల్, సెంట్రల్ స్థాయిలో యూనియన్ నాయకులు ఎప్పటికప్పుడు ఏజెంట్ల సమస్యలపై పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. యూనియన్ బలోపేతానికి ఎక్కువ సంఖ్యలో ఏజెంట్లు యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. పాలసీలపై జీఎస్టీ తొలగింపు, క్లబ్ ఏజెంట్ల టూర్ అలవెన్స్, మెడిక్లైమ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంపు వంటి మార్పులన్నీ లియాఫీ పోరాటం వల్లనే సాధ్యమైందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం యూనియన్ సభ్యుడైన వి శ్రీనివాస్ అకాల మరణం చెందితే వారి కుటుంబానికి 5000 రూపాయలు యూనియన్ నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ కి మైక్ బహూకరించిన దాతలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ లైఫ్ మెంబర్షిప్ తీసుకున్న సభ్యులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో లియాఫీ యూనియన్ బ్రాంచి ప్రధాన కార్యదర్శి తండా అశోక్, ముఖ్య సలహాదారు మల్లాది రాజిరెడ్డి మరియు సతీష్, బిక్షపతి, యాకయ్య,ఆవునూరి కుమారస్వామి, డి సంతోష్, రఘునరెడ్డి, శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, వంగాల వీరస్వామి, సురేందర్, రవీందర్, రాజేందర్, రమేష్, శ్రీను, వెంకటేశ్వర్లు మరియు మహిళా నాయకురాలు ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు, ఎంపిపి ల మహిళా రిజర్వేషన్ల లాటరీ ప్రక్రియ నిర్వహించిన జనగామ ఆర్డీఓ గోపిరామ్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జనగామ ఆర్డీఓ కార్యాలయంలో సర్పంచ్ లు, ఎంపిటిసి మహిళా రిజర్వేషన్లకు శనివారం లాటరీ ప్రక్రియ ద్వారా ఆర్డీఓ గోపిరామ్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో, సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. గ్రామాలు, మండలాల వారీగా తెలియజేస్తూ మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ. శ్రీనివాస రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

**చింతకింది కుమారస్వామి**

**నల్లబెల్లి/సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి ):** బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే కొండా లక్ష్మణ్ బాపూజి కలలుగన్న సమసమాజం సాకారం అవుతుందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ110వ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ, 1915 సెప్టెంబర్ 27న కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలోనే కాకుండా నిజాం రజాకార్ల దౌర్జన్యాలు, అగ్రకులాల భూస్వామ్య అణచివేతలకు వ్యతిరేకంగా తెలంగాణసాయుధ రైతాంగ పోరాటంలో సైతం ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు.1938లో పౌరహక్కుల సత్యాగ్రహంలో పాల్గొన్న బాపూజీ, 1940లో న్యాయవాద వృత్తిలో ఉంటూ శేక్ బందగీ, చాకలి ఐలమ్మ కేసులను గెలిపించారని, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని ఆబిడ్స్ బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగరేసి సంచలనం సృష్టించారని తెలిపారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బాంబు దాడి వ్యూహ రచన, రైతాంగ పోరాట కేసుల్లో కీలక వాదనలు బాపూజీ జీవిత చరిత్రలో చెరగని ముద్ర వేశాయని అన్నారు.1952లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై డిప్యూటీ స్పీకర్గా, 1967లో మంత్రిగా సేవలందించడమే కాకుండా, 1969, 1996, 2001 తెలంగాణ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారని కుమారస్వామి గుర్తుచేశారు.



2002లో తన నివాస స్థలం కూల్చివేయడం జరిగింది, కానీ కోర్టులో గెలిచి దానిని తిరిగి నిర్మించుకున్నారని గుర్తు చేశారు. అతి వృద్ధాప్యంలో కూడా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కోసం దీక్ష చేసి రాష్ట్ర ఆకాంక్షకు ప్రాణం పోశారని అన్నారు.2012 సెప్టెంబర్ 21న మరణించిన బాపూజీ జీవితాంతం ప్రత్యేక తెలంగాణ, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికార సాధన కోసం కృషి చేశారని కుమారస్వామి అభిప్రాయపడ్డారు. షేక్ బందగి, చాకలి ఐలమ్మ, బాపూజీ లాంటి బహుజన వీరులు అగ్రకుల అణచివేతలకు ఎదురు నిలిచి శ్రమజీవుల సమాజం కోసం పోరాడిన సందర్భంగా బహుజనులు రాజ్యాధికారం సాధించడం నిజమైన నివాళి అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సామాల వీరన్న, బొడ్డుల నర్సయ్య, ఉడుతరాజు, జక్కుల రవి, కోల లింగయ్య, భూస కుమారస్వామి, గుండెబోయిన రాజన్న, కన్నం సాల్మన్, బాబు, బుట్టి జయాకర్, తంగెళ్ళ వేణు, తాడెం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 27:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయంతెలిసిందే.కాగా శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ ను కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ శ్రీనివాస్ నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు సుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి జేఏసీ నూతన కమిటీ అధ్యక్షులుగా భూక్యా తిరుపతి నాయక్



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి ):** నర్సంపేట నియోజకవర్గం లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారం గా నల్లబెల్లి మండలం లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు ధరావత్ భోజ్య నాయక్ ఆధ్వర్యంలో ఎర్ర చెరువు తండా,బూల్య తండలో లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య తిరుపతి రాథోడ్, ఉపాధ్యక్షులు బానోతు సంపతి నాయక్,కార్యదర్శి గుగులోతు మునిందర్ నాయక్, ప్రధాన కార్యదర్శులు బానోతు విజేందర్ నాయక్,పాల్య రాములు నాయక్, సలహాదారులు లావుడియా రమేష్ నాయక్,పాడియా బాలు నాయక్, బానోతు బికో నాయక్,బానోతు భీమా నాయక్,భూక్య కూల్ సింగ్ నాయక్,కమిటీ సభ్యులు భూక్య దేవేందర్ నాయక్,బానోతు రమేష్ నాయక్, లావుడ్యా రాహుల్ చౌహాన్,భూక్య రవి నాయక్,గుగులోతు పీరియా నాయక్,భూక్య దశమ నాయక్, భూక్యరూప్ సింగ్ నాయక్,అజ్మీర వెంకన్న,లావుడ్యా ఆలియా నాయక్, లావుడ్యా రాజు నాయక్.లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఏర్ల నవీన్

**తరిగొప్పుల, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):** తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన ఎర్ల నవీన్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం ఆయనకు నియామక పత్రం, ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భం గా నవీన్ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాను. సోషల్ మీడియా వేదికగా పార్టీ ఆలోచనలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాను. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడతాను" అని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్



అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి మహిళా రిజర్వేషన్ల లాటరీ ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** జడ్పిటిసి మహిళా రిజర్వేషన్ల లాటరీ ప్రక్రియను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని 12 మండలాలకు జడ్పిటిసి మహిళా రిజర్వేషన్లకు లాటరీ ప్రక్రియను ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తో, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. మండలాలు వారీగా ముందుగా తెలియజేస్తూ ఆయా మండలాల మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టి ప్రదర్శింపజేస్తూ ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారి చౌడేశ్వరి, ఈడీఎం గౌతమ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రజా



ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు ప్రతి గ్రామం లో ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

### ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి కండే రవి

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్27:** గణపురం మండల కేంద్రంలో ఉన్న బతుకమ్మ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. పరిసరాలు అంత బురద వుంది అట్టి స్థలము లో కాంకేరా చూర పోయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. బతుకమ్మ సంబరాలు ఒక్క గణపురం మండలంలోనే జరగవు నియోజకవర్గ%శీ% మొత్తం బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు కనుక నియోజకవర్గంలో బురదమయంగా ఉండే ప్రతి గ్రామం లో బతుకమ్మ స్థలం లో ఎమ్మెల్యే నిధుల నుండి బురద లేకుండా కాంకారా చూరా పోయించాలని ధర్మ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నారు. బతకమ్మ సంబరాలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ కేటాయించలేదు.





పంచాయతీ కార్యదర్శుల నెత్తి మీద పెట్టి వదిలేశారులి ఘనంగా సంబరాలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే దాని అర్థం ఏంటి డి.ఎం.ఎఫ్.టి నుండి నిధులు కేటాయిస్తే బాగుండేది కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేదు కనుకనే సరైన కల్లాలు లేక యాసంగీలో రైతుల వడ్లు తడిసినవి. బుర్ర కాయల గూడెం శివారులో మామిళ్ల గడ్డ ఆయకట్టు రోడ్డు లేక రైతులంత బురదలో నడిచే పరిస్థితి దాపురించింది. ప్రతి గ్రామం లో సరైన బతుకమ్మ స్థలాలు లేవు కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామ పంచాయతీలో బురదగా ఉండే ప్రదేశంలో కంకేరా చూరా పోయించి బురద లేకుండా చేయాలని బతుకమ్మ ఆడుకునే వారందరికీ ఆనందాన్ని పంచాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-సోలార్ వినియోగం పెంచాలి -ప్రజలకు అవగాహన కల్పించాలి**

**-టీజీ రెడ్ కో డిస్ట్రిక్ట్ -మేనేజర్ గంగుల మహేందర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్27:** కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సోలార్ వినియోగం పెంచాలని ప్రజలకు అవగాహన కల్పించాలని టీజీరెడ్ కో డిస్ట్రిక్ట్ మేనేజర్ గంగుల మహేందర్ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సహజ వనరుల వినియోగం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్ ను ప్రోత్సాహం స్తుందని అందులో బాగాంగా ప్రధాన మంత్రి సూర్యాఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అందుబాటులో కి తెచ్చిందని ఆయన అన్నారు ప్రధానమంత్రి సూర్య ఘర్ కింద రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌లను



ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశం క్లీన్ ఎనర్జీ మిషన్‌లో భాగంఅయ్యామన్నారు ముఫ్త్‌బిజిలి యోజన పథకంలో గృహ విద్యుత్ వినియోగదరులకు కేంద్ర ప్రభుత్వం రాయితీలూ కూడ ఇస్తుందని తెలిపారు, ఈరాయితీలు ఒక కిలోవాటుకు 30 వేలు 2కిలోవాట్లకు 60 వేలు 3కిలోవాట్లకు 78 వేలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంపీడీసీఎల్ గణపురం ఏఈ వెంకటరమణ, గ్రామ కార్యదర్శి, ముక్కెర హేమంత్ గౌడ్ ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, చెల్పూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ గా బంధనపెల్లి యువకుడు

**రాయపర్తి సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బంధన పెల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల రాకేష్ గ్రూప్ వన్ పరీక్షల్లో 491 మార్కులతో 78 వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎన్నికయ్యారు. నరసయ్య భాగ్యమ్మ దంపతులకు జన్మించిన రాకేష్ వ్యవసాయ కుటుంబానికి చెంది న వాడు కొత్తూరు ఉన్నత పాఠశాలలో పదవతరగతి వరకు చదివి డిఆర్డిఏ ద్వారా ఎస్సార్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువును పూర్తి చేశాడు. కాకతీయ యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేసి గ్రూప్ పరీక్ష రాసి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మండల ప్రజలు గ్రామస్తులు తదితరులు రాకేష్ ను అభినందించారు.



## పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**వరంగల్ తూర్పు సెప్టెంబర్ 27 ప్రజాజ్యోతి:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 34 డివిజన్ శివానగర్ లో ఈరోజు పారిశుద్ధ కార్మికులకు కాంట్రాక్ట్ బేసిక్ కార్మికులకు స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆదేశాల మేరకు వారిఅభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు కలిసి సద్దుల బతుకమ్మ సందర్భంగా విజయదశమి దసరా సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగినది.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ



**వెంకటాపురం,సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఐటీడీఏ తరపున అర్హులైన ఆదివాసీలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,మండల యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ,సొసైటీ మెంబర్ పల్నాటి ప్రకాష్ రావు,శ్రీరాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్దారం లో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసిన

### ఎమ్మెల్యే సత్తన్న



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్27:** గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నాయకులు దుర్గా మాత భక్తుల తో ప్రత్యేక పూజలు చేశారు పూజ అనంతరం పూజారి ఎమ్మెల్యే కు అమ్మవారి ఆశీర్వచనలు తీర్థ ప్రసాదాలు అందించారు.

# అంగన్వాడీ ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**- విడతలవారీగా సంక్షేమ ఫలాల అందజేత- బతుకమ్మ అంటేనే మహిళల పండుగ**

**- వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి- పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్ల సమస్యలను విడతల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని,బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి మంత్రి యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అంగన్వాడీ పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని,సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా అంగన్వాడీ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడీ సెంటర్ లో పని చేస్తున్న సిబ్బంది బాధ్యతా యుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ సిబ్బంది తమ స్వంత పిల్లల వలె చూసుకోవాలని, ఏక రూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారనిఅన్నారు.సోలార్ప్లాంట్లు,ఆటోలు,వాహనాలు,బస్సులకొనుగోలుకోసంవడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని,వీటి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు.ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని,తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు.రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయి కి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేలకుపైగా రేషన్ కార్డు లను పంపిణీ చేశామని,నూతనకార్డులను పంపిణీచేయడమే కాకుండా వారికి సన్నబియ్యం అందిస్తున్నామని,పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి సీతక్క కోరారు.అనంతరం డిఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మలతో మహిళలతో కలసి మంత్రి బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిడబ్ల్యుఓ తుల రవి,డిసి ఎస్ఓ ఫైజల్ హుస్సేనీ,ప్రజా ప్రతినిధులు,సిడిపిఓలు,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవో ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**-బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లిన ప్రాంగణం-మహిళా ఉద్యోగుల్లో అంబరాన్నంటిన సంబరాలు**



**పర్వతగిరి, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**
బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని ఎంపీడీవో ప్రాంగణంలో మదర్ తెరిసస్సా మండల సమైక్య ఏపీఎం రాజీర్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఉద్యోగులతోపాటు ఎంపీడీవో తాసిల్దార్, మండల సమైక్య కార్యాలయాల మహిళా ఉద్యోగులు తంగేడు, గునుగు, బంతి, చామంతి మొదలగు తిరక్క పువ్వులతో బతుకమ్మలను అలంకరించి గౌరమ్మను పూజించారు. బతుకమ్మ మైదానమును తలపించే విధంగా వివిధ శాఖల మహిళా ఉద్యోగులు బతుకమ్మలతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోనికి తరలిరావడంతో బతుకమ్మ ఆటపాటలతో ప్రాంగణమంతా దద్దరిల్లింది. స్వీట్లు పంచుకొని సంతోషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుశీల్ మదర్ తెరిసా మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు స్వప్న రజిత ఫరీదా సీసీ దేవేంద్ర ఎమ్మెస్ సిబ్బంది రాధిక అరుణ వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సెర్ప్ సిబ్బంది గోలి కొమరయ్య వర్గాల సుధాకర్ , శ్యాంసన్ వివో ఏలు యాకస్వామి, రాజయ్య లావణ్య సంతోష రాజేశ్వరి లతో పాటు మహిళా ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు నవరాత్రుల పూజకు సామాను వితరణ



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్27:**
గణపురం మండలంలోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రులకు ఉత్సవానికి సరిపడా పూజ సామాను అక్కపెల్లి మల్లయ్య రాజేశ్వరి అక్కపెల్లి రామకృష్ణ సంధ్య రాణి దంపతులు అందించడం జరిగింది వారికి ఆలయ అర్చకులు కిషన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా ఉత్సవ నిర్వాహకులు సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలొ సేవ సమితి సభ్యులు ఆకుల దామోదర్ దూలం శంకర్ బెనికి రాజేందర్ ఆకుల లావణ్య గణేష్ రాజ్ రఘునందన్ రామ్ రక్షిత్ కృషిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కోసం దరఖాస్తులు

**జనగామజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :**
ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద అందించే ఆర్థిక సహాయం కొరకు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డా.బి. విక్రమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన /చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల జనగామ జిల్లాలోని అభ్యర్థులు ) అక్టోబర్ 19 లోపు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డా.బి. విక్రమ్ కుమార్ తెలిపారు.

## పోతుల ముత్తమ్మ కొమరయ్య దంపతులకు ప్రియదర్శిని యూత్ క్లబ్ అండ

**చల్లారగోత్తమ రెడ్డి సేవాగుణం**

**నెక్కొండ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**
పేద ప్రజలకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్, కరెంటు డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఏఈ చల్లారగోత్తమ రెడ్డి, మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. నెక్కొండ పట్టణానికి చెందిన పోతుల ముత్తమ్మ, కొమురయ్య యాదవ్ దంపతులకు కొత్త బట్టలు అందించారు. అంతేకాకుండా, ఆ దంపతులకు నిత్యావసరాల నిమిత్తం 25 కేజీల బియ్యాన్ని కూడా అందజేశారు. చల్లారగోత్తమ రెడ్డి చేసిన ఈ సాయం పట్ల పోతుల దంపతులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేతుల సారంగపాణి యాదవ్, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, పొట్లపల్లి వీరస్వామి, రజక పనికిరా సాయిలు యాదవ్, రేగుల అశోక్ యాదవ్, రజిని అయ్యగారు, కొత్తకొండ గణేష్, బొమ్మెర శ్రీనివాస్ గౌడ్, ఆవులు పెళ్లి మల్లేశం, అఫ్జల్ ఖాన్, బ్రాహ్మణ పెళ్లి రాజు, మదర్ సీనియర్ రిటైర్డ్ రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం

భీమదేవరపల్లి ,సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి):స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా



ఈరోజు ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేకముగా స్త్రీ వైద్య నిపుణులు డా.మధురిమ గారిచే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ప్రదీప్ రెడ్డి, , సిబ్బంది మల్లీశ్వరి , రత్న భారతి,జ్యోతి, కళ , వనజ, రాజు, మహేందర్, సురేందర్, శిరీష్ రెడ్డిలు ఆశాకర్యకర్తలు గంగా జమున అలేఖ్య, పుల్లీ లు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీలో బతుకమ్మ వేడుకలు

పరకాల, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి):

తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలను శనివారం పరకాల మున్సిపాలిటీ



కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపాలిటీలో మహిళలు బతుకమ్మను అలంకరించి మున్సిపాలిటీ కార్యాలయం లో బతుకమ్మ పెట్టి బతుకమ్మను ఉత్సాహంగా ఆటపాటలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ, మహిళలను ప్రకృతిని గౌరవించాలని ఉద్దేశంతో బతుకమ్మ నిర్వహించడం జరుగుతుందని ఈ సాంప్రదాయాన్ని మహిళలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాల సహకార సంఘం 71వ మహాసభ

### చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్





ఎల్కతుర్తి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ది విశాల సహకార సంఘంలో 71 వ మహా జనసభ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా సుకినే సంతాజి ని సంఘం అధ్యక్షులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు విశాల సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ. సంఘం ఆడిట్ ప్రకారం ఏ గ్రేడ్ సంఘంగా అభివృద్ధి చెందినది ఒక్క సంవత్సరం మనకు 77 లక్షల రూపాయల లాభం వచ్చిందని సంఘం లాభం రెండు కోట్ల 17 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినాము సభ్యుల వాటా ధనం మీద ఫోర్ పర్సెంట్ బోనస్ కూడా ఇచ్చినాము సంఘం ఏర్పాటు అయినసుండి సభ్యులకు ఎప్పుడు కూడా బోనస్ ఇవ్వలేదు సంఘం లాభాల్లోకి వచ్చినందువల్ల సభ్యులకు బోనస్ ఇవ్వడం జరిగింది. సొసైటీ ఆవరణంలో పెట్రోల్ పంపు మరియు ఫంక్షన్ హాల్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మునిగడప శేషగిరి, డైరెక్టర్లు లోకిని సూరయ్య, బచ్చు వెంకట్రావు, కాగితాల శ్రీనివాస్, పోతార బోయిన ఐలయ్య, ముప్పు మహేందర్, ఎడవెల్లి సంధ్య, మేకల సమ్మక్క, మన్నుర్తి సమ్మయ్య, బరీదుల రాజిరెడ్డి, నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ, మండ పోచయ్య, కోశాధికారి తిరుపతి, ఝాన్సీ రాణి, శివకుమార్, సురేష్, బిక్షపతి, దుర్గయ్య, రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తొలి పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ : జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ఉద్యమం కొరకు మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాటయోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోమ్ తో కలిసి ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు. కుల వృత్తులను ప్రోత్సహించారని వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ గ్రాండ్ ఫాదర్ గా పిలవబడే కొండా లక్ష్మణ్ లక్షణాలను నేటి యువతరం పుణికి పుచ్చుకోవాలని, వారి



ఆశయ సాధనలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, పో.ప. జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఏలే జనార్ధన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, ఇతర కుల సంఘం నాయకులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

హన్మకొండ 27 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా బాపూజీ స్ఫూర్తిదాయాకమైన పాత్ర పోషించారని సీపీ తెలిపారు. కొండా బాపూజీ నివాళులు అర్పించిన వారిలో క్రైమ్స్ డీసీపీ గుణశేఖర్, అడిషనల్ డీసీపీ లు రవి, సురేష్ కుమార్,



ప్రభాకర్ రావు, బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ



పరకాల, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి): పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శనివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మకూరు, దామర, నడికూడ, పరకాల మండలాల నుంచి వచ్చిన 111 మంది లబ్ధిదారులకు రూ.1.11 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు 2121 మందికి రూ.21.23 కోట్లు కళ్యాణ లక్ష్మి పథకం కింద, 2112 మందికి రూ.6.89 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించామని తెలిపారు. పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ప్రతి కుటుంబ ఆర్థికంగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆలస్యం అయిన చెక్కులు ఇప్పుడు సకాలంలో అందిస్తున్నామన్నారు.

# భువనేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు

పరకాల, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి): పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 వ రోజు శ్రీ భువనేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద వితరణ దాత ఎర్రబెల్లి మంజుల – భాస్కర్ రెడ్డి సహకారంతో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి





సారంగపాణి, దేవు నూరి వేణుగోపాల్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు, శ్రీకాంత్,నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్, సత్యం, భరత్, చరణ్, శివ, రజనీకాంత్, అశోక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు


**నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి.**



**పరకాల, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి):** నడికూడా మండలం, పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన ప్రజా నాయకుడు, ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని అన్నారు. **మున్సిపాలిటీలో...** పరకాల మున్సిపాలిటీలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## డాక్టర్ కాళీ ప్రసాద్ పరామర్శలు



**పరకాల, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి):** పరకాల విలీన గ్రామం రాజిపేటకు చెందిన క్రీ.శే. దాసరి సమ్మయ్య, క్రీ. శే. ముదిగొండ రఘు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ముదిగొండ రాము కుటుంబ పరిస్థితిని చూసి చలించిన డాక్టర్ ఖాళీ ప్రసాద్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. వారితో పాటు బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ ,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

**మహిళ రిజర్వేషన్లను డ్రా తీసిన కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాలోని 12 ఎంపిపి, 12 జడ్పిటిసి స్థానాలు ఉండగా ఇందులో మహిళా స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లను డ్రా తీశారు. ముందుగా ఎంపీపీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్ల డ్రా తీయగా అనంతరం జడ్పీటీసీ స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, డీఆర్డీవో మేన శ్రీను, డీటీవో శ్రీనివాస్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొలను సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిశాంత్, రజినీకాంత్, శ్యామ్ సుందర్, కొట్టె ఏసోబు, ప్రవీణ్ కుమార్, నేహాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపుజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి భారత జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దూమాల శ్రీకాంత్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ గారు నిరంకుశ నిజాం దురాగతాను ఎదురించిన ధీరుడు, తెలంగాణ విముక్తి కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగాత్యజించినత్యాగధనుడు, స్వాతంత్ర్యోద్యమకారుడు మనందరి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండ నరేష్ మరియు మెరుగు శ్రీనివాస్ పట్టణ అధికార ప్రతినిధి మోర రవి మరియు రచ్చ రాహుల్ వంగ దేవేందర్ రెడ్డి రాయిని ప్రతాప్ దాసరి వెంకటేష్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన గొల్లపెల్లి యాదవ సంఘం సభ్యులు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన యాదవ సంఘం నేతలు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను పలువురు నేతలు కలిసి గొల్లపెల్లిలో యాదవ సంఘం కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు .కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తానన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి ,జిల్లా కార్యదర్శి మద్దుల బుద్ధారెడ్డి ,యాదవ సంఘం అధ్యక్షులు పింజర్ల దేవయ్య సెక్రటరీ పొన్నవేని రాజు ఉపాధ్యక్షులు పింజర్ల ప్రభుదాస్ కోశాధికారి రాగం నాగరాజు పెంచర్ల నారాయణ అలివేలు అంజయ్య సాగ శ్రీనివాసు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

**కోనరావుపేట: సెప్టెంబర్.27(ప్రజా జ్యోతి):** హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ జిల్లా సహకార్యవాహ ఉచ్చిడి పద్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామం లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కరీంనగర్ డైరీ ఛైర్మెన్ శ్రీ చలిమెడ రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ,సేవ గుణం కలగాలంటే పిల్లలందరిని ఆర్ఎస్ఎస్ శాఖకు పంపించాలని అన్నారు. ఉచ్చిడి పద్మారెడ్డి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.